క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరా మండలంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.33 లక్షల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ కేవీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ సభ్యురాలు నంబూరి కనకదుర్గ, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, ఎంపీటీసీ కృష్ణారావు, వెంకట్రామిరెడ్డి, వైరా డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీషిర్డీసాయి మందిర వార్షికోత్సవం


బాబాకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: ఓం సాయి.. శ్రీసాయి.. జయ జయసాయి.. భక్తుల నామస్మరణలతో సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కుఎదురుగా గల శ్రీషిర్డీసాయిబాబా మందిరం మార్మోగింది. ఆలయ 14వ వార్షికోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు పంచామృతాలు, పండ్ల రాసాలతో అభిషేకాలు, అఖండ దీపారాధన, భజన కార్యక్రమంలు, పల్లకిసేవ నిర్వహించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సాంబశివగుప్తా, ఉమా, శ్రీనివాసరావు, శంకర్‌రావు, రాజా, కృష్ణారావు, ఎంపీపీ హైమావతి, ఉమామహేశ్వరరావు, గాంధీ, ప్రసాద్, కిషోర్ పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధి కాగితాలకే పరిమితం

కారేపల్లి: గిరిజనాభివృద్ధి కాగితాలకే పరిమితం అయ్యిందని తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో.. అజ్మీర రాందాస్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన గిరిజన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20, 21వ తేదీల్లో వైరాలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, ఈ శిక్షణకు గిరిజన సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గంగుల పుల్లయ్యకు ఘన నివాళి

కల్లూరురూరల్: కల్లూరు సాక్షి విలేకరి గంగుల గోపాలరావు తండ్రి గంగుల పుల్లయ్య(74) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర విద్యామౌళిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు ఫోన్‌లో గంగుల పుల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు, యాకూబ్ అలీ, కిరణ్‌కుమార్, బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు నివాళులర్పించారు.

సీపీఎం నాయకుడికి..

కల్లూరురూరల్: సీపీఎం సీనియర్ నాయకుడు ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవెల్లి పుల్లయ్య(75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు బుధవారం బీరవెల్లి పుల్ల య్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్‌రావు, సుదర్శన్, బాబు, పుల్లయ్య, ఐద్వా కార్యదర్శి కృష్ణవేణి, కల్లూరు ఎంపీపీ రఘు తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డి సేవలు చిరస్మరణీయం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని రెడ్డి సంక్షేమ భవనంలో సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు స్వర్గీయ వజ్రాల వీరారెడ్డి వర్ధంతిని ఆ సంఘం నాయకులు నిర్వహించారు. వీరారెడ్డి విగ్రహానికి డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, సంఘం కార్యవర్గ సభ్యులు జె.అంజిరెడ్డి నివాళి అర్పించారు. వీరారెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దండెం సత్యనారయణరెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి, చీదిరాల భరత్‌రెడ్డి, అల్లు సుబ్బారెడ్డి, తదితరులున్నారు.

అధికారుల తప్పిదాలు.. లబ్ధిదారులకు శాపం

- అమలు కాని విద్యుత్ జీరో బిల్లు
- రూ.500 గ్యాస్ రానట్టే..
- మండల పరిషత్ కార్యాలయం వద్ద బారులు


కొణిజర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద బారులు దీరిన లబ్ధిదారులు


ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న సిబ్బంది

కొణిజర్ల: ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో.. పర్యవేక్షణ లోపంతో ఆపరేటర్లు తప్పుల తడకగా నమోదు చేశారు. ఇప్పుడు అది లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు విద్యుత్ జీరో బిల్లు, రూ.500కు వంట గ్యాస్ పథకం అమలు కావడం లేదు. బుధవారం ఒక్క రోజే మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 115 మంది లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి తప్పులు సరి చేసుకునేందుకు కార్యాలయం ఎదుట బారులు దీరారు.

తిరస్కరించిన దరఖాస్తులు..

ఒక్కో దరఖాస్తు దారుడిది ఒక్కో గాథ. ఒకరికి ఆధార్ నంబర్ తప్పు పడిందని, మరొకరికి రేషన్ కార్డు నంబరు తప్పు పడిందని దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. ఎక్కువ మంది లబ్ధిదారులకు విచిత్రంగా ఏ పథకం కావాలో టిక్కులు కొట్టలేదని వారిని పథకాలకు అనర్హులుగా చేశారు. ఇప్పటి వరకు మండలంలో దాదాపు 91 మందికి ఇదే పరిస్థితి.. ప్రజాపాలన దరఖాస్తులు ఏఏ పథకం కావాలో దానికి ఎదురుగా డబ్బాలో టిక్కులు కొట్టాలని ఉండగా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకునే అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే రసీదులు ఇచ్చారు. అలాంటిది ఇప్పుడు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పటికీ వారు ఏ పథకానికి దరఖాస్తు చేసుకోలేదని చూపిస్తున్నాయి. దీంతో తామేమి చేయలేమని ఉన్నతాధికారులు, దీనిపై నిర్ణయం తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్లు చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన మొదలైన రెండు రోజుల్లోనే దాదాపు 100 మంది లబ్ధిదారులు బయటకు వస్తే ముందు ముందు ఇంకా ఎంత మంది వస్తారోనని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు కాలేదంటున్నారు..



నేను నా భార్య ఇద్దరికి కలిపి ప్రజాపాలన దరఖాస్తు అందజేశాను. నా కొడుకు రేషన్ కార్డు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకున్నాడు. జీరో బిల్లు రాకపోవడంతో ఆన్‌లైన్‌లో పరిశీలన చేయిస్తే నా పేరు మీద ఆన్‌లైన్ కాలేదని చెబుతున్నారు. జీరో బిల్లు, రూ.500 గ్యాస్ పథకానికి అర్హత లేకుండా పోయింది.

– గుడివాడ వెంకటేశ్వర్లు, కొణిజర్ల

జీరో బిల్లు రావడం లేదు..



ప్రజాపాలన దరఖాస్తులు ఇచ్చేటప్పుడు అంగన్‌వాడీ టీచరే మా ఇంటికి వచ్చి దరఖాస్తు నింపింది. ఆమే టిక్కులు కొట్టింది. అధికారులు కూడా చూసి సంతకం చేసి ఇచ్చారు. తీరా ఇప్పుడు జీరో బిల్లు రాలేదంటే ఆన్‌లైన్లో నమోదు కాలేదని చెబుతున్నారు. జీరో బిల్లు రాకపోవడంతో ఆవేదనగా ఉంది.

– రావూరి భద్రమ్మ, కొత్తకాచారం

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..



ఆన్‌లైన్‌లో తప్పుడుగా నమోదు అయిన వారు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారులకు నివేదిస్తాం. అధికారుల ఆదేశాల మేరకు మరోసారి ఆన్‌లైన్ ప్రక్రియలో సరి చేయడానికి అవకాశం ఇస్తే మార్పులు చేర్పులు చేయడానికి అవకాశం ఉంటుంది. రాని వారు ఆందోళన చెందకుండా దరఖాస్తు చేసుకోవాలి.

– ఏ.రోజారాణి, ఎంపీడీఓ, కొణిజర్ల

హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

తల్లాడ: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కౌలు రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. తల్లాడలో బుధవారం కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో రద్దు చేసిన సెక్షన్ 26ను పునరుద్ధరించాలన్నారు. పంటల ధరలపై బోనస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల రాయితీలు కౌలు రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులిచ్చి రూ.7,500 ఖాతాలో జమ చేసిందన్నారు. రైతాంగం పోరాటాలు చేసిన రాష్ట్రాల్లో బీజేపీకి తక్కువ సీట్లు వచ్చాయన్నారు. మూడు నల్ల చట్టాలను తెచ్చిన కేంద్ర ప్రభుత్వంపై రైతులు పోరాడితే 760 మంది రైతులు మృతి చెందారన్నారు. కౌలు రైతులు ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలన్నారు. ఈ సదస్సులో కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు తాతా బాస్కర్‌రావు, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, ఐనాల రామలింగేశ్వరావు పాల్గొన్నారు.

నియామకం..

కొణిజర్ల: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (ఎస్‌టీయూ) జిల్లా అధ్యక్షుడిగా కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన షేక్ కరామత్ అలీ నియమితులయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు వేముల మాధవరావు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో కొణిజర్ల మండలం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కరామత్ అలీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత కార్యదర్శి దొడ్డా వర ప్రసాద్(వైరా) కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా కొణిజర్ల మండల ఎస్‌టీయూ బాధ్యులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, సైదా, ఎస్.పుల్లయ్యచారి, జానకీరాణి, పద్మావతి, విజయశీల, అల్తాఫ్, నాగమణి, సమత, సంధ్య అభినందించారు.

సీట్లు కేటాయించాలి

ఏన్కూరు: ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని ఉమ్మడి జిల్లా భారతీయ గోర్‌బంజారా పోరాట సమితీ అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ రాథోడు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు చౌహన్, రాంబాబ రాథోడు, సేవియా నాయక్ పాల్గొన్నారు.

పాలాభిషేకం

తల్లాడ: తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. 17వ విడత కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల సందర్భంగా నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు మాటాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, మండల ఉపాధ్యక్షులు శారద, కృష్ణారావు, నాగేశ్వరరావు, సుధాకర్, రమేష్, నరేష్, కిరణ్, కృష్ణ, వెంకటరామయ్య పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి


లచ్చగూడెం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపి వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో పాక్షిక పక్షవాతం, ఇతర శారీరక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ప్రత్యేకంగా ఫిజియోథెరపీ అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందని తెలిపారు. పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవం


మధిరరూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


తల్లాడలో..

చింతకాని: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ర్యాలీని చింతకానిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 20న మండలంలో ఉన్నటువంటి 1–19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ వీరేందర్, ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఏఎన్ఎంలు రత్నకుమారి, రజిని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మధిరరూరల్: ఈ నెల 20న జరగబోయే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలని మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సీహెచ్ వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుభాషిణి, శరత్ బాబు, భాస్కరరావు, శ్రీనివాస్, పుతిలిభాయ్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని అన్ని సబ్‌సెంటర్‌ల పరిధిలో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్రవంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శ్రీనివాసరావు, హెల్త్‌సూపర్ వైజర్ దానయ్య, మార్తమ్మ, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో బుధవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా దంత వైద్యురాలు శశిపూర్ణ, సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు వెంకట్ లాల్, సిబ్బంది ప్రేమ్ కుమార్, కాంతమ్మ, రాణి, హెల్త్ అసిస్టెంట్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. గురువారం నిర్వహించే నులిపురుగుల జాతీయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి నుంచి ముదిగొండ ప్రధాన సెంటర్ వరకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిబ్బంది కలిసి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి అరుణదేవి, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు చంద్రప్రకాష్, అమూల్య, సూపర్‌వైజర్స్ సరోజిని, లత, ఎల్‌టీ వీరయ్య, ఏఎన్ఎంలు వసంత పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో నులి పురుగుల నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడారు. ఈ నెల 20న మండలంలో 1 నుంచి 19 సంవత్సరాలలోపు 6,750 మందికి ఆల్‌బెండోజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ మహేష్, శ్రీనివాస్, స్రవంతి, సూపవర్ వైజర్ పెద్ద పుల్లయ్య, మేరమ్మ, వసంత కుమారి, భద్రమ్మ, కళావతి, కృష్ణ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పార్టీ అధ్యక్షులు, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఆస్పత్రిల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజల మెరుగైన జీవనం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక జాతీయ నాయకుడు అని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

పార్కును సుందరంగా తీర్చిదిద్దండి


సత్తుపల్లి జేవీఆర్‌పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ పార్కు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ పార్కును బుధవారం సందర్శించి పరిశీలించారు. రాబోయ్యే రోజుల్లో ఈ పార్కును సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా స్థానిక స్వామి వివేకానంద పార్కును సందర్శించి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నిర్మాణంలో ఉన్న స్వామి వివేకానంద ఎక్సలెన్స్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. పార్కును ఆహ్లాదంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ రాగమయి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి కమల్‌పాషా, కమిషనర్ ఎం.రవిబాబు, దొడ్డా శ్రీనివాసరావు, టోపి శ్రీను, పింగళి సామేలు, మార్పుల్ రామకృష్ణ, ఆనంద్ పాల్గొన్నారు.

పదోన్నతి ఉపాధ్యాయులకు అభినందనలు


అభినందనలు తెలుపుతున్న పీఆర్‌టీయూ నాయకులు

మధిర: పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ మధిర మండల శాఖ అభినందనలు తెలిపింది. స్థానిక మానవ వనరుల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. మధిర మండలంలో 43 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి లభించిందన్నారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పదోన్నతులు అనేక ప్రతిబంధకాలను అధిగమించి కార్యరూపం దాల్చడం హర్షణీయమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 సంవత్సరాలుగా అనేక కోర్టు కేసులతో మూలన పడిన ఉపాధ్యాయ పదోన్నతులు ఎట్టకేలకు కార్యరూపం దాల్చి నూతన పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధుల్లో చేరుతుండటం సంతోషంగా ఉందన్నారు. పీఆర్‌టీయూ మండల శాఖ, జిల్లా శాఖ నుంచి పదోన్నతి పొందిన ప్రతి ఉపాధ్యాయునికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్‌కు రిలీవింగ్, జాయినింగ్ ఆర్డర్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వి రవికుమార్, జి కిరణ్ కుమార్, ఎస్.కె మదార్ సాహెబ్, కొమ్ము శ్రీనివాసరావు, పిల్లి నరసింహారావు, ఎండి జమీర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు..


భీమవరంలో పీఈటీకి కన్నీటి వీడ్కోలు చెబుతున్న విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలోని వేమిరెడ్డి వెంకటరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీఈటీ గూడూరు వెంకటసత్యనారయణరెడ్డి, హిందీ టీచర్ పోతగాని సత్యనారాయణలు పదోన్నతిపై బదిలీ అయ్యారు. పీఈటీ సత్యనారాయణరెడ్డి మీనవోలు జెడ్పీ పాఠశాలకు పీడీగా, పోతగాని సత్యనారాయణరెడ్డి హిందీ పండిట్‌గా నేలకొండపల్లి మండలం చెరువుమాధవరం జెడ్పీ పాఠశాలకు బదిలీ కాగా బుధవారం పాఠశాల నుంచి రిలీవ్ అయ్యారు. పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యా బోధన చేసి తమ ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుండటంతో విద్యార్థులు కన్నీటి వీడ్కోలు పలికారు.

30 మంది టీచర్లకు ప్రమోషన్లు

కల్లూరురూరల్: మండలంలోని 30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమిది సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న పండిట్ టీచర్లు, పీఈటీలు, ఇతర సబ్జెక్టుల టీచర్లకు ప్రమోషన్లు లభించాయి. ఈ మేరకు ఎంఆర్‌పీ కార్యాలయంలో బుధవారం ఎంఈఓ దామోదర ప్రసాద్ ప్రమోషన్లు పొందిన టీచర్లకు జాయినింగ్ ఆడర్లు, బదిలీ అయిన టీచర్లకు రిలీవింగ్ ఆర్డర్లు అందించారు. ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు కల్లూరు మండల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ శుభాకాంక్షలు తెలిపారు

జిల్లాకు ఐటీడీఏ సాధనే లక్ష్యంగా పోరాటాలు

నేటి నుంచి వైరాలో గిరిజన సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు


మాట్లాడుతున్న వీరభద్రం

వైరా: రాష్ట్రంలో గిరిజనులు అధికంగా ఉన్న జిల్లా కేంద్రాల్లో ఐటీడీఏల సాధనే లక్ష్యంగా తెలంగాణ గిరిజన సంఘం పోరాటాలకు రూపకల్పన చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. బుధవారం వైరాలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురువారం నుంచి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు వైరాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న జిల్లాలు ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలలో ఐటీడీఏలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ హామీలను అమలు చేయాలన్నారు. గిరిజన తండాలలో ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ఉపాధ్యాయ పోస్టులు పెంచి గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన అటవీ వ్యతిరేక చట్టాని రద్దు చేసి పోడు సాగు చేస్తున్న గిరిజనులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజన ఆశ్రమపాఠశాలలు, గిరిజన గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించి విద్యప్రమాణాలు మెరుగు పరచాలన్నారు.

మిషన్ భగీరథపై ముమ్మరంగా సర్వే

- కుళాయిల పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శులు ఆరా
- మండలంలో 16వేల పంపు కనెక్షన్లు


ముదిగొండలో మిషన్‌భగీరథపై సర్వే చేసి యాప్‌లో ఫొటో తీస్తున్న అధికారులు

ముదిగొండ: మండలంలోని 25గ్రామ పంచాయతీలలో 33గ్రామాలున్నాయి. వాటిలో 58వేల మంది జనాభా ఉన్నారు. ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. 15వేలు ప్రతి ఇంటింటికి కనెక్షన్లు ఉండగా ఇతరత్రా ఫ్యాక్టరీలు, దుకాణాలు కలిపి మరో వెయ్యి పంపు కనెక్షన్లు ఉన్నాయి. వీటిపై అధికారులు మండలవ్యాప్తంగా నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే చేపడుతున్నారు. సర్వే బృందం మీ ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా? అందులో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా? వస్తే ఎన్నిరోజులకోమారు వస్తున్నాయి? నల్లా నీళ్లు మీ అవసరాలకు సరిపోతున్నాయా? అనే వివరాలను సర్వేలో సేకరిస్తున్నారు.

కొనసాగుతున్న సర్వే..

కొత్త ప్రభుత్వం ఇంటింటికీ సరిపడా నీరందించేందుకు కసరత్తు చేస్తుంది. ఈ సర్వే గత ఐదు రోజుల నుంచి ప్రారంభం కాగా గ్రామాల్లో ముమ్మరంగా సాగుతోంది. దీంతో అధికారులతో సమగ్రంగా సర్వే చేయిస్తున్నారు. దీనికి కోసం మిషన్ భగీరథపేరుతో ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసి సేకరిస్తున్న సమాచారాన్ని అందులో పొందుపరుస్తున్నారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఇప్పటికే 50,500 వరకు ఇంటింటి సర్వే చేపట్టారు.

మండలంలోని వివరాలిలా..

మండలంలోని 25గ్రామాల్లో ఇప్పటివరకు 11,600 పంపు కనెక్షన్లపై సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, ఈజీఎస్ ఫీల్డ్‌అసిస్టెంట్లు, మొత్తం 65మంది సిబ్బంది ఇంటింటికి వెళ్లి తమకు కేటాయించిన యాప్‌లో సర్వే సమాచారాన్ని నమోదు చేస్తున్నారు. అక్కడక్కడా కొంతమంది తమ పంపు కనెక్షన్లు పనిచేయడం లేదని, సరిగా నీళ్లు అందడంలేదని, లీకులతో ఇబ్బందులు పడుతున్నామని, సరిపోను నీళ్లు రావడం లేదని సర్వే సమాచారంలో తెలుస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా అధికారులు పూర్తి స్థాయిలో ప్రతి ఇంటికి నల్లా నీరు అందించేందుకు ముమ్మరంగా సర్వే చేపడుతున్నారు. రానున్న రోజుల్లో నల్లా నీరు అందించేందుకు నూరుశాతం కసరత్తు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రతీ రోజు సర్వే పరిశీలిస్తున్నాం..



33గ్రామాల్లో 65మంది సిబ్బందిచే యాప్‌ద్వారా సర్వే చేపడుతున్నారు. ఈ యాప్‌ద్వారా ప్రతి కనెక్షన్ ఆన్‌లైన్‌లో నమోదు చేయడమేకాకుండా, ఎంత వరకు పనిచేస్తుయి, ఎంతమందికి ఉన్నాయనే సమాచారం పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. నల్లా నీళ్ల పరిస్థితిని ఆరా తీస్తున్నారు. ఈ సర్వేను ప్రతి గ్రామంలో చేస్తున్నారు. సిబ్బందని ముమ్మరం చేసి సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్నాం.

– పెగళ్లపాటి సూర్యనారాయణ, ఎంపీఓ, ముదిగొండ

మిషన్ భగీరథ ద్వారా 16వేల కనెక్షన్లు..



ముదిగొండ మండలంలోని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథద్వారా పంపుకనెక్షన్లు అమర్చాం. అవన్నీ కూడా పూర్తిస్థాయిలో పనిచేసేవిధంగా వర్క్ చేయించాం. ఎక్కడా ఇబ్బంది లేదు. ఇబ్బందులున్న చోట వెంటనే సమాచారం ఇస్తే వర్క్ చేయిస్తాం. సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం కూడా చాలా మంచిదే.

– విజయరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, ముదిగొండ